# మాకో మాత్రం స్వాతంత్ర్యం లేదా?

సోమంచి రామం

"ఇదిగో సుబ్బరామయ్యా! నిన్నేనయ్యా! పిలిచేది? ఏమిటలా హడావిడిగా వెడుతున్నావు? తెల్లారిందో లేదో అంతహడావిడి ఏమిటయ్యా?" అంటూ గబగబా నడిచి పోతున్న సుబ్బరామయ్యను పిలిచాడు సీతారామయ్య.

"వస్తానుండవయ్యా స్వామీ! హడావిడే మరి! మనకు మళ్ళీ తీరిగ్గా కూరునే కాలమా యిది. అంతా పరుగులే మా మనవరాల్ని అర్జంటుగా బళ్ళో దిగబెట్టి రావాలి!" అంటూ సాగాడు సుబ్బరామయ్య.

"అదేం? రోజూ ఇంకో గంటగ్గాని తీసికెళ్ళే వాడివి కాదుగా"!

"రోజూ దారివేరు! ఓ అరగంట అటూ యిటూగా వెళ్ళినా ఫర్వాలేదుట. ఇవాళమాత్రం ఓ గంట ముందే వెళ్ళాలిట. ఇవాళ స్వతంత్ర దినోత్సవంగా-బిళ్ళలు పంచిపెడ్తారుట అందుకని-"

"ఓహో బిళ్ళలమీద భక్తి అన్నమాట ఆ పిల్లకు"

"మరే మరే! నేనూ అలాగనే అడిగాను దాన్ని 'స్వతంత్రం అంటే ఏమిటో తెలుసామ్మా' అని-అంతే! ఠక్కున ఏమందో తెలుసా? స్వతంత్రం అంటే బిళ్ళలు పంచి పెట్టడం తాతయ్యా" అంది. అలాఉంది ఈ కాలం పిల్లల చదువులు. వస్తా! అంటూ పిల్లదాని జబ్బ పుచ్చుకుని గబగబ అడుగు ముందుకేశాడు.

"అయితే యింకేం! ఆ పిల్లను త్వరగా బళ్ళో దించేసిరా" అంటూ ఆలోచనలో పడ్డాడు సీతారామయ్య!

'అవునూ ఇంతకూ స్వతంత్రం అంటే' అంటూ ఆలోచిస్తున్న సీతారామయ్యకు అయిదు రోజుల క్రితం బస్సు ప్రయాణంలో జరిగిన ఘట్టం గుర్తుకొచ్చింది.

బస్సులో జనం కిటకిట లాడుతున్నారు.

బయటి గాలి లోపలికి రావటం లేదు.

లోపలిగాలి బయటికి పోవటం లేదు.

సీతారామయ్య పక్కసీట్లో ఓ పాతికేళ్ళ యువకుడు కూర్చున్నాడు. హిప్పీ క్రాపు-సైడ్ బర్న్సు-నల కళ్ళజోడు-టైట్ పాంటు-బొమ్మల షర్టు-చేతిలో ఫోర్ స్క్వేర్ సిగరెట్టు పెట్టె-అగ్గిపెట్టె ధరించిన వాడై కూర్చున్నాడు.

బస్సు ఇంకా బయలుదేరలేదు. ఆ యువకుడు సిగరెట్టు తీసి ముట్టించాడు.

సీతారామయ్య సిగరెట్టు కాల్చడు. సిగరెట్టు పొగ ఆయనకు పడదు. పక్కవాడు సిగరెట్టు కాలుస్తుంటే ఈయన ఉక్కిరిబిక్కిరైపోతాడు. అందుకని అసహనంగానే పైపంచ ముక్కుకు అడ్డం పెటుకుని రాబోయే వాంతిని గొంతులోనూ, ప్రాణాలు గుండెల్లోనూ దాచుక్కూచున్నాడు. ప్రక్కనున్న వ్యక్తి ఇంత హైరాన పడుతున్నా, ఆ యువకుడు ఇదేమీ పట్టనట్టుగ దర్జాగా, ఠీవిగా పొగ వదుల్తున్నాడు. అదృష్ట వశాతు ఇంతలో బస్సు కదిలింది.

బయటిగాలి కొత్త రివ్వుమంటూ లోపలి కొచ్చింది.

దాంతో సిగరెట్టు పొగకూడ సీతారామయ్య ముఖాన్ని కమ్మేసింది. ఇక సీతారామయ్య ఉండబట్టలేక పోయాడు.

"నాయనా.... ఆ సిగరెట్టు పొగ...." అంటూ నసిగాడు.

"ఆ! ఏమంటారు?.... అయితే..." యువకుడు తీవ్రంగా అన్నాడు.

"ఏంలేదు నాయనా? ఆపొగ నాకు పడదు. అందుకని"....

"ఓహో! అలాగా! నాకు తెలీదే ఆ సంగతి ఈ మాట ముందే చెప్తే తమకోసం సుగంధ శృంగార అగరుబత్తీ తెచ్చి వెలిగించే వాడ్నిగా" అంటూ హేళనగా అనేసి తన జోకుకు తనే నవ్వుతున్నాడు.

"అదికాదు బాబూ! ఆ సిగరెట్టు పొగ పీలిస్తే నా ఊపిరి తిత్తులు పాడైపోతాయని భయం!"

"భలేవారే తాతగారూ!....సిగరెట్లు తాగే వాడ్ని. పొగ పీల్చేవాడ్ని-నాకు లేని భయం మీకెందుకు?"

"పోనీ బాబూ! నీతో నాకు వాదనెందుకు? కాస్త ఆ సిగరెట్టు పారేస్తే-"

"ఏమన్నారూ! పావలాపెట్టి ఒక్కొక్క సిగరెటు కొని మీ కోసం పారెయ్యాలా?

స్వేచ్ఛగా సిగరెటు కాల్చుకునే స్వతంత్ర్యం కూడా లేదా మాకు?

ఇందాకటి నుంచీ చూస్తున్నాను ఒకటే కాల్చుకు తింటున్నావు నన్ను

మీలాంటి ముసలాళ్ళు ఇంకా బతికుండబట్టే దేశానికి స్వాతంత్ర్యం

వచ్చినా ఇంకా అక్కడక్కడ బానిసభావాలు పాతుకుపోతున్నాయి




ఇంకానయం నీ ముఖం తీసి అవతల పారెయ్య మన్నారు కాదు-"

"అంతంత మాటలెందుకు బాబూ! అయినా అదుగో ఆ డ్రైవరు దగ్గర ఏం రాసుందో చదువు నాయనా; పొగ త్రాగుట నేరము.... చూశావా?"

"అది మీలాంటి ఛాందసుల కోసం. రా రండీ మాలాంటి యువతరం కోసం కాదు" అంటూ పగలబడి నవ్వేడు.

"ఇన్ని మాటలెందుకు? ఆ సిగరెట్టు కాస్త పారెయ్య కూడదూ?"

"కూడదు పారెయ్యను....ఏం చేస్తారేం? నా ఇష్టం నేను కాలుస్తాను. నాకా స్వేచ్ఛవుంది. మీకు మల్లే నేనేం బానిస భారత దేశంలో పుట్టలేదు. స్వేచ్ఛా భారతదేశంలో స్వేచ్ఛగా పుట్టాను. స్వేచ్ఛగానే బ్రతుకుతాను తెల్సిందా? మాతరానికి స్వతంత్రం వచ్చేసింది".

"నాయనా! స్వతంత్రం అంటే నీ ఉద్దేశంలో....?"

"ఏమిటయ్యా! ఊరికే సాగదీస్తావు?.... స్వేచ్ఛగా సిగరెట్టు కాల్చుకునే స్వతంత్రం

మీకు బేబి/బాబు కావాలా



స్త్రీ సంజీవి
నెం 2
సంతాన నిధి

ఆపరేషన్ ఇతర వైద్య చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు గలవు. స్త్రీ పురుష సంతానదోష నివారణా నిపుణులు. ఉచిత వివరములకు:

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,

| | |
|---|---|
| రామాలయంవీధి తెనాలి—2. | 2వ లైను కేదారేశ్వర పేట విజయవాడ— |


కూడా లేదా మాకు? ఇందాకటి నుంచీ చూస్తున్నాను.... ఒకటే కాల్చుకు తింటున్నావు నను. మీలాంటి ముసలాళ్ళు ఇంకా బ్రతికుండబట్టే దేశానికి స్వతంత్రం వచ్చినా ఇంకా అక్కడక్కడ పాత భావాలు ఘాతుకుపోతున్నాయి. పద్దన్నపని చెయ్యడంలో ఉండే థ్రిల్ మీబోటి ముసలాళ్ళకేం తెలుస్తుంది? అయినా మాకా మాత్రం స్వతంత్రం లేదా?"

ఇంతలో అదృష్టవశాత్తు సీతారామయ్య దిగాల్సిన ఊరు రావడంతో ఆయన దిగిపోయారు. ఈ ఘట్టం గుర్తుకు రావడంతో ఆయన ముఖంలో ఒక్కసారి అనుకోకుండ చిన్న చిరునవ్వు కన్పించింది.

"ఏమిటేమిటి ?.... మీలో మీరే నవ్వుకుంటున్నారు ?...." అంటూ ప్రవేశించాడు సుబ్బారామయ్య !

"చెప్తా ! చెప్తా !.... రా !... రా!.... మనవరాల్ని బళ్ళో దింపేశావా ?" అంటూ బస్సులో జరిగిందంతా పూసగ్రుచ్చినట్లు చెప్పాడు.

అంతా విన్నాక సుబ్బారామయ్య యిలా ప్రారంభించాడు.

"మరి నా సంగతేం చెప్పమంటావు ?.... విను !... మారోడ్డు యెంత వెడల్పుంటుందో నీకు తెలుసుగా ! మా యింటిపక్క రంగయ్య



## నేనే

భీమయ్య గుడికెళ్ళి వస్తున్నాడు. ఇంతలో ఎవరో కేకేసి పిలిచారు.

"మీ పేరు రామయ్యకదూ." అడిగాడా వ్యక్తి.

"కాదు. నేను భీమయ్యను" అన్నాడు.

"మీరు తొడుక్కున్న చెప్పులు రామయ్యవిలెండి. ఆ రామయ్యను నేనే" అన్నాడతను.

—వి. కృష్ణవేణి (చిత్తూరు)

లేడూ ఆయనగారు తనకున్న పాడిగేదెల్లో రెండు, మూడింటిని యెప్పుడూ యింటిముందు రోడ్డుమీదే కట్టేస్తాడు. ఆ జీవాలు రోడ్డును సగంపైగా ఆక్రమించుకుని హాయిగా నెమరేసుకుంటూ విశ్రాంతి తీసికొంటాయి. దాంతో యిక రాకపోకలు బంద్ !.... అంతేనా ! రోడ్డంతా వాటి మలమూత్రాలతో తడిసి ఎప్పుడు చూసినా చిత్తడి చిత్తడిగా ఉంటుంది. ఆ రోడ్డున నడవాలంటే ముక్కు మూసుకున్నా మనవల్లకాదు... నేనే ఓనాడు ఉండబట్టలేక తెగించి అడిగేశాను.... 'ఏం ? రంగయ్యా ఏమిటీ పని ?.... నదిమంది నడిచే రోడ్డుకు అడ్డంగా యీ గొడ్లేమిటి ? ఈ లోకమేమిటి?' అన్నాను.... అందుకు అతనేమన్నాడో తెలుసా ?" అంటూ ఆగాడు.

"ఏమన్నాడేం ?" ఆత్రంతో అడిగాడు సీతారామయ్య.

"ఏమండోయ్ ! ఏమన్నారూ? అవి గొడ్లా? అవి దైవంతో సమానమండి ! అవీ మనలాగే జీవాలే! కాదంటే- అవి గడ్డితింటున్నాయి- మనం అన్నం తింటున్నాం- గడ్డితిన్నా మనకు పాలిస్తున్నాయి. అంతే తేడా ! అయినా నాకు తెలీకడుగుతాను సుబ్బారామయ్యగారూ ! ఈ రోడ్డేదో మీ సొంతం అయినట్టు దబాయిస్తున్నారే ? ఏమండోయ్ ఈ రోడ్డు మీద మీకెంత హక్కుందో నాకూ అంతే హక్కుంది ! ఈ రోడ్డుని వాడుకొనే స్వేచ్ఛ నాకూ ఉంది ! ఏమంటారు ? నాకామాత్రం స్వతంత్రం లేదం






స్థాపితం: 1957 ఫోన్ నెం: 846188

మీరు మీ ఇంటియందుండే తపాలా పాఠముల ద్వారా చిత్రకళ నేర్చుకొని రెండు సంవత్సరములలో ఉత్తమ చిత్రకారులు కావచ్చును.

భారతదేశము నుండియు, విదేశముల నుండియు అనేకమంది మన విద్యాలయములో విద్యార్థులుగా చేరి ఉత్సాహముతో శిక్షణ పొందుచున్నారు.

మీరు కూడా ఈ సులభ పద్ధతులతో చిత్రకళ నభ్యసించుటకు నమ్మతించుచున్నారా? వివరముల కొరకు తొమ్మిది పదిపైసల స్టాంపులను పంపండి.

**SANTHANU's CHITIRA VIDYALAYAM (A)**
C/o CHITIRAKULLAN, 179, Singanna Chetty Street,
Chintadripet. Madras- 600 002



## గుండు

"ఒరేయ్ సుబ్బూ! నువ్వు నా దగ్గర చదువుకునేటప్పుడు అన్నీ గుండు సున్నాలే వచ్చేవి. ఇప్పుడేంచేస్తున్నావు?" అడిగారు మాష్టారు చాలాకాల ంతర్వాత కనపడిన శిష్యుణ్ణి.

"తిరుపతి దేవస్థానంలో గుళ్లచేస్తున్నానండి...." చెప్పాడు సుబ్బు.

–కె. వెంకటలక్ష్మి (శివరాం)

టారా? మాట్లాడరేం?" అంటూ నిలదీసి అడిగాడు" అంటూ ఆపాడు మరోసారి?

"అయితే మీరేమన్నారు?...." అంటూ అడిగాడు సీతారామయ్య.

"ఏమంటాను?.... ఏం చేస్తాను?.... నిలువుగుడ్లేసి చూస్తూ నిలబడిపోయాను. ఇలా ఉన్నాయి మనవాళ్ళ స్వేచ్ఛలు. స్వతంత్రాలు" అంటూ నిట్టూర్చాడు సుబ్బరామయ్య?"

క్షణంసేపు కూర్చుని సుబ్బరామయ్య వెళ్ళిపోయాడు. సుబ్బరామయ్య మాటల్ని తలచుకుంటూ అలా పడక కుర్చీలో వాలాడు సీతారామయ్య! మగతగ కన్నుమూతబడింది! ఆ మగతలో ఆయన మనో నేత్రాల కెన్నో దృశ్యాలు అగుపించాయి.

"నడవండి... ప్రిన్సిపాల్ సంగతి యివాళే అటో యిటో తేల్చేదాం! కాలేజీకి ఆబ్సెంటయినంతమాత్రాన సస్పెండు చేస్తాడా? స్త్రయికు చేసే స్వేచ్ఛ, హక్కు మనకు లేదంటాడా? అవసరమైతే కాలేజీమానేసేహక్కు, స్త్రయికు చేసే హక్కు మనకి ఉండాలి! మనకామాత్రం స్వతంత్రం లేదా?" అంటూ ప్రిన్సిపాలును ఘెరావ్ చేసి, అవసరమైతే ఆయనపై చేయి చేసికోనటానికైనా వెనుకాడని విద్యార్థుల గుంపొకటి.

"ఏమిటో ఈ కొత్త సెక్రటరీకాదుగాని మన ప్రాణాలు తీసేస్తున్నాడు. తనేమో సీటుకు అతుక్కుపోయినట్లు కదలడు- మనల్ని సీట్లలోం కదలకుండా పనిచేయాలంటాడు లంచ్




ఇవ్వండి! మీ కుటుంబానికి చక్కని కానుక!

## టేప్ రికార్డర్లు

నాణ్యమైనవి – ధర తక్కువ


## సోనో విజన్,

ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

టేప్ రికార్డర్ల సేల్సు-సర్వీసులో అగ్రగాములు

Suvarna






వివరాలకు: వాసవి సేల్సు కార్పొరేషన్, గుంతకల్–515801 ఫోన్: 294





## నూతన యవ్వనం పొందండి.

జీవితసుఖములేనివారు. నరముల బలహీనత ధాతు బలహీనతలను తొలగించుకొని సర్వవిధముల శక్తిని, వృద్ధిచేసికొని యవ్వనసంతోషములతో ఆనందము నుభవించవచ్చును. ఇతరచికిత్సలవలన ప్రయోజనము పొందక విసుగు చెందినవారు సర్వవిధముల సంపూర్ణసుఖము పొందుచున్నారు. దీర్ఘరోగములకు చర్మవ్యాధులకు సెక్స్ బలహీనతలకు జయప్రదంగా చికిత్స చేయుటలో ప్రసిద్ధి పొందిన సెక్స్ స్పెషలిస్ట్

కవిరాజ్ డా॥ డి. హనుమంతరావు, L.I.M.S

మహంకాళీవీధి, సికింద్రాబాదు.

సంప్రదించు వేళలు: ఉదయం 8 నుండి 12 వరకు, మరియు పగలు 3 నుండి రాత్రి 7 వరకు ఆదివారం ఉదయం 8 నుండి 12 వరకు.

సలహాఫీజు: రూ॥ 10 లు. మందుల చార్జీలు ప్రత్యేకం.

ప్రతినెల 4.5 తేదీల్లో విశాఖపట్టణం హోటల్ ఊటీ. డాబాగార్డెన్స్ లో క్యాంపు కలదు.

**ఆంధ్రభూమి**
సచిత్ర వారపత్రిక

## జన్మదిన ప్రత్యేక సంచిక

# రు. 5000 కథల పోటీ

ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక మరో కొది నెలల్లో అయిదో పుట్టినరోజు జరుపుకోబోతున్నది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రచయిత(త్రు)లకు ఆకర్షణీయమైన బహుమతులను ఇవ్వదలిచాము.

**కథలపోటీ జన్మదిన సంచికకు ప్రత్యేక ఆకర్షణ**

మొదటి బహుమతి రు. 1500

రెండవ బహుమతి రు 1000

మూడవ బహుమతి రు 750

5 కన్సొలేషన్ బహుమతులు ఒక్కొక్కటి

రు. 350

## పోటీ నియమ నిబంధనలు

1. కథ పన్నెండు అరఠావులకు మించరాదు. (అరఠావు అంటే ఎక్సర్‌సైజ్ నోట్ బుక్ సైజుకి రెట్టింపు)
2. కాగితానికి ఒకవైపునే సిరాతో వ్రాయాలి.
3. ఇతివృత్తం తెలుగువారి జీవితానికి సంబంధించినదై వుండాలి.
4. సొంత రచనలేగాని అనువాదాలు, అనుసరణలు పనికిరావు.
5. బహుమతి పొందని కథలో నచ్చినవాటిని ఆంధ్రభూమి సచిత్ర వార (మాస) పత్రికలో ప్రచురించే హక్కు మాకు వుంటుంది.

ప్రచురణకు స్వీకరించని కథలను తిప్పిపంపాలంటే స్టాంపులు అంటించిన చిరునామాగల కవరు తప్పనిసరిగా జత చేయాలి.

పోటీకి పంపించే రచనమీద కవరుమీద 'కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.

కథల ఎన్నిక విషయంలో తుది నిర్ణయం ఎడిటర్‌దే. దీనిపై ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.

9. ప్రతి కథ చివరా రచన తమ సొంతమేనని, ప్రసారంకాని, ప్రచురణకాని కాలేదని హామీ వుండాలి.
10. కథ బాగున్నా పై నిబంధనలు పాటించకపోతే రచనలు పోటీకి పరిశీలించడం కుదరదు.
11. రచనలు —ఎడిటర్: ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక, 36 సరోజినిదేవిరోడ్, సికింద్రాబాద్ -500003 అనే చిరునామాకు పంపించాలి.

**పోటీ కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ**

**1982 మే 31**



### మానేస్తా

"పని ఎందుకు మానేస్తానంటున్నావు రాజయ్యా!" అడిగారు ఆనందరావు.

"ఏంచెయ్యను అయ్యగారు! మాటి మాటికీ అమ్మగారు సాధిస్తున్నారు. ఆవిడగారు మిమ్మల్ని చూసినట్టే నన్ను చూస్తున్నారు...." బాధగా అన్నాడు రాజయ్య.

—వి. కృష్ణవేణి (చిత్తూరు)

ఆవర్లో తప్ప సీటు కదిలి పక్క సీట్లో వాడితో కూడ మాటాడకూడదుట- వాని ఉంపతెగ! ఆఫీసులోనే కాస్త అటూ ఇటూ తిరిగి హాయిగా గాలిపీలుస్తూ సహుగురితో మామాట్లాడే పాటి స్వతంత్రం మనకు లేదూ?" అంటూ ఆరాటపడిపోయే ఉద్యోగులయిన ఆఫీను హస్కురాయుళ్ళు.

"ఏం చెప్పమంటావు వదినా! నా ఖర్మ! పెళ్ళయి కాపురానికొచ్చి ఇన్నేళ్ళయినా ఆయనతో చెప్పకుండా ఒక్కనాడన్నా సినిమాకెళ్ళే యోగ్యతే లేదు నా మొహానికి! మొన్నోనాడు- మా మూడో చెల్లెలొస్తే-అది ఒక్క సాయంత్రం వెళ్ళిపోతుందని-మ్యాట్నీ కెళ్ళాం ఆయనతో చెప్పకుండ దానికెంత రాద్ధాంతం చేశారని ఆయన. అయినా ఆ మాత్రం స్వతంత్రం కూడా లేదా నా మొహానికి?" అంటూ విలవిల్లాడి పోతూ వల వల యేడ్చే వారి కాంతలు-

"ఏంటండీ! మీ ఇంట్లో ముసలాళ్ళకు జబ్బుగా ఉందని చెప్పి- మా యింట్లో రేడియో పెట్టద్దంటారా? ఇవాళో రేపో పోయే ముసలాళ్ళకోసం మాలాంటి యువతరం ముద్దుముచ్చటల్ని ఆశల్నీ, కోరికల్నీ, చంపుకోమంటారా? మా యింట్లో మా రేడియో గట్టిగా పెట్టుకొనే పాటి స్వతంత్రం కూడా మాకు లేదూ?" అంటూ అర్ధరాత్రి పన్నెండైనా 'హైవాల్యూ'ములో రేడియో, రికార్డు ప్లేయర్లు మ్రోగించే యువతరపు కుర్రకారు-

"ఏం నాన్నా! పాతికేళ్ళు శరీరం మీద కొచ్చాయి—నేను నా అంతట నేను ఓ అమ్మాయిని ప్రేమించానంటే మీ కెందుకంత కోపం?



## కష్టం

"ఒరేయ్ శీనూ రోజూ బడికి వెళ్ళడం నీకు కష్టమనిపించడంలేదూ?" అడిగాడు బాబు.

"వెళ్ళడం, రావడం బాగానే వుంటుందిగా. కానీ అక్కడ కూర్చోవడమే మహాకష్టం" చెప్పాడు శీను.

—సిరిసిల్లా రశీద్ (దోమకొండ)

ఎవర్నడిగి ప్రేమించావు అంటూ ఊరికే తెగ గింజుకుపోతున్నారు! ఇంత వయసొచ్చినా-నా అంతట నేను ఓ అమ్మాయిని ప్రేమించే పాటి స్వతంత్రం కూడ నాకులేదా?" అంటూ ఆవేశమేతప్ప ఆలోచనేలేని కొడుకులు—

"ఏమిటో? లాంగ్‌బెల్ కొట్టకుండా ఓ పదినిముషాలు ముందు వెళ్ళానట-పర్మిషన్ లేకుండా ఎందుకెళ్ళావు అంటూ పంచాయితీ అడుగుతాడా హెడ్మాష్టారు. ఓ పదినిముషాలు అటూ యిటూగా వెళ్ళేపాటి స్వతంత్రం కూడా లేదా మనకి! అన్నింటికి ఆయన పర్మిషను కావాల్సిందేనా? ఆ మాత్రం స్వతంత్రంకూడా మనకి లేదూ?" అంటూ తాము చేసినది తప్పయినా తమనే సమర్థించుకుందుకు తాపత్రయపడే పంతుళ్ళు-

"లక్షలకు లక్షలు ఖర్చుపెట్టి ఎలక్షన్లలో నిలబడి, దావు దప్పి కప్పు లొట్టపోయినట్లుగా మంత్రి పదవి రాకపోతే మానె-ఎమ్మెల్యే అయినా దక్కింది. అలాంటప్పుడు ప్రజల మంచి పనులుచేసి పెట్టా నా నియోజకవర్గం ప్రజలనుంచి విరాళాలు వసూలుచేసి నా సొమ్ము నేను సంపాదించుకునేపాటి స్వాతంత్ర్యంకూడ నాకు లేదా ఈ స్వతంత్ర భారతదేశంలో!" అంటూ సమర్థించుకొని ఆచేతా యీచేతా ఆర్జించి, ప్రజల్ని తద్వారా దేశాన్ని కొల్లగొట్టి దోపిడీచేసే రాజకీయ నాయకులు—

"అధికారం మనచేతిలో ఉన్నప్పుడు అంతా అణిగి మణిగి యెందుకుండదు? మన మాట కెదురు తిరిగిన వాళ్ళని శిక్షించేపాటి హక్కు, స్వతంత్రం కూడా మాకు లేదా?—"—అంటూ అధికారమదంతో విర్రవీగే ప్రబుద్ధులు.

ఇంకా...ఇంకా యెందరో యెందరెందరో కనపడవాళ్ళే - కాని...యింతలో సీతారామయ్యగారికి గభుక్కున మెలకువ కలిగింది.

అంతే! వాళ్ళందర్నీ వరుసగా నిలబెట్టి తన గొంతెత్తి ఏదో....ఏదో ఆవేదనతో చెప్పాలనే ఆవేశం లాంటిది కలిగింది. అ..ను.... చెప్పాలి....ఏం చెప్పాలి?...ఏమనిచెప్పాలి?.. ఇదే ఆయన మానసిక వేదన—ఆవేదన-మదన-స్వతంత్రం అంటే—

విచ్చలవిడి తనాన్ని ప్రోత్సహించే స్వేచ్ఛ కాదని, క్రమశిక్షణ విస్మరించి బాధ్యతా రహితంగా, నిర్వ్యాపారంగా ప్రవర్తించటంకాదని, సమయపాలన, విధి నిర్వహణలను అలక్ష్యం చేయటంకాదని వాగందరికీ చెప్పటం ఎలాగ? .. ఎలాగ?? వ్యక్తిగత స్వాతంత్ర్యం—స్వేచ్ఛ అంటే—సమాజ శ్రేయస్సుకు, దేశసౌభాగ్యానికి, జాతి పురోభివృద్ధికి మాత్రమే ఉపకరించే బాధ్యతా యుతమైన, నిర్మాణాత్మకమైన, ఒక పవిత్రమైన హక్కు మాత్రమే అని యీ దేశ ప్రజలు ఎప్పుడు గుర్తిస్తారో కదా! ఆ మంచి రోజు ఈ స్వతంత్రదినమే అయేటట్లు చేయరాదా బాపూ—అనుకుంటూ ఎదురుగా నున్న బోసినవ్వుల బాపూజీకి చేతులెత్తి నమస్కరించాడా మానవుడు!

*


డా॥ పి. వి. కె. రావ్, B.A.
వెదశీవిద్వాన్ వైదాశీచారశీ. సెక్స్ స్పెషలిస్టు.
వివాహము వాయిదా వేయనవసరములేదు.



గూ స్వప్రయోగం వరములు. బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేదచికిత్స. పోసుద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్
టి. టి. రోడ్. 700-తెనాలి
ఫోన్ 1010.

Suvarna Agencies Vijayawada



ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియష్టర్ చీరలు.
★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియాలాన్సు
★ స్కూలు యూనిఫారంలు... వగైరాలకు
విజయ షోరూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పిటల్ రోడ్డు,
గవర్నరుపేట.....విజయవాడ-2.



MeenuMix®

● అన్ని పనులకూ పొందేటట్లు సింగల్ బ్లేడ్ అమర్చబడిన మిక్సి ఇది ఒక్కటే.
● ఇది రెండు స్టెయిన్‌లెస్ స్టీల్ జారులతో కూడినది.
● ఇది 4 స్పీడ్ ఇంచింగ్‌లలో ఆర్.పి.ఎం. పద్ధతితో వేగంగా చలించేటట్లు యోజింపబడినది. నిధానంగానూ, మధ్యమ, మరియు అతి వేగంగామూ దీని పరుగు.



మీనుమిక్స్
చేతులకు శ్రేష్ఠతగల జోడి.

Meenu Equipments Coimbatore 641 009

డిస్ట్రిబ్యూటర్స్ (తెలంగాణా & రాయలసీమ)
విజయ్ ఏజన్సీస్ 444/7, యూనివర్సిటీరోడ్, నల్లకుంట
హైదరాబాదు-44 ఫోను 6353

ARIES ME 780-81